తెలుగు డిజిటల్ పత్రిక — అక్షరం ఆయుధం, వాస్తే మార్గం

# వేద

(టీ మీడియా అనుబంధం)

నిజం నిస్పక్షవేంగా
సమాజం కోసం
24/7 వార్తలు
డిజిటల్ యుగం
సత్యం మా లక్ష్యం

నిజం నిస్పక్షపాచం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

సంపుటి : 11 | సంచిక : 298 | బుధవారం, 28 అక్టోబర్ 2026 | ఖమ్మం | తెలంగాణ | www.tmedia.net.in

# CBSE విద్యార్థులకు గుడ్‌న్యూస్..

# 9 నుంచి 12వ తరగతి వరకు AI పాఠాలు

## 20 గంటల ప్రత్యేక మాడ్యూల్.. అంతర్గత మూల్యాంకనం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27(టీ మీడియా):**

CBSE బోర్డు పాఠశాల విద్యార్థులకు ముఖ్యమైన గుడ్‌న్యూస్ ప్రకటించింది. 9వ నుంచి 12వ తరగతి వరకు కృత్రిమ మేధస్సు (AI), కంప్యూటేషనల్ థింకింగ్ అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చనున్నట్లు తెలిపింది. 2026–27 విద్యా సంవత్సరం నుండి ఈ పాఠాలు అమలులోకి రానున్నాయి.

ఈ పాఠ్యాంశాలు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జాతీయ విద్యా విధానం (NEP 2020) లక్ష్యాలకు అనుగుణంగా తయారు చేసినట్లు CBSE తెలిపింది. విద్యార్థుల్లో భవిష్యత్తు నైపుణ్యాలను పృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెర్కొంది.

### ఏం నేర్పుతారు?

- AI ప్రాథమిక భావనలు
- కంప్యూటేషనల్ థింకింగ్
- డీప్‌ఫేక్‌లు (Deepfakes) గుర్తించే విధానం
- తప్పుదోవ పట్టించే సమాచారాన్ని (మిస్‌ఇన్‌ఫర్మేషన్) గుర్తించడం
- చాట్‌బాట్ సమాధానాలను సరిచూసే పద్ధతులు
- నైతిక వినియోగం, భద్రతా జాగ్రత్తలు

మొత్తం 20 గంటల ప్రత్యేక మాడ్యూల్‌గా ఈ పాఠ్యాంశాన్ని రూపొందించడంతోబాటు, ఇది అంతర్గత మూల్యాంకనంలో కూడా భాగంగా ఉండనుంది.

కంప్యూటేషనల్ థింకింగ్, డిజిటల్ లిటరసీ, వాస్తవ మదియ అవాస్తవ సమాచారాన్ని గుర్తించే సామర్థ్యం పంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తుండని CBSE తెలిపింది.

ఈ పాఠ్యక్రమం అభివృద్ధిలో ఐఐటీ మద్రాస్, ఐఐటీ జోధ్‌పూర్ సంస్థలతో కలిసి పని చేస్తున్నట్లు సమాచారం. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్య, వృత్తి జీవితంలో ఈ నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

AI సాంకేతిక పరిజ్ఞానం సరైన విధంగా వినియోగించుకోవడం, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని గుర్తించడం, చాట్‌బాట్‌లను సమర్థవంతంగా వాడుకోవడం వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ పాఠ్యాంశం ముఖ్య ఉద్దేశ్యమని బోర్డు తెర్కొంది.

# SSC JE, TGPSC పరీక్షలు ఒకే రోజు..

## అభ్యర్థుల సమస్యపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం

### నవంబర్ 6న రెండు పరీక్షలు.. డాక్యుమెంట్లు పంపించాలని అభ్యర్థులకు సూచన

**హైదరాబాద్, అక్టోబర్ 27 (టీ మీడియా):** నవంబర్ 6న SSC జూనియర్ ఇంజినీర్ (JE) పరీక్ష, టీజీపీఎస్సీ అసిస్టెంట్ ఇంజినీర్ (AE) పరీక్షలు ఒకే రోజు నిర్వహించబడనున్నాయి. ఈ కారణంగా పలుపురు అభ్యర్థులు ఒకేసారి రెండు పరీక్షలు రాయలేని సమస్యను టీజీపీఎస్సీ దృష్టికి తీసుకుపవ్చారు.

అభ్యర్థుల సమస్యలపై స్పందించిన టీజీపీఎస్సీ, అఫాంటి అభ్యర్థులు తమ వివరాలు సమర్పించాల్సిందిగా కీలక నిర్ణయం తీసుకుంది.

### ఏ పత్రాలు పంపాలి?

- SSC JE హాల్ టికెట్
- TGPSC AE దరఖాస్తు (అప్లికేషన్) వివరాలు
- OTR ID (One Time Registration)

### సమర్పించాల్సిన చివరి తేదీ

**అక్టోబర్ 30, 2026**
**సాయంత్రం 5 గంటలలోపు**

ఈ పత్రాలను టీజీపీఎస్సీ ఇ-మెయిల్ ఐదికి పంపాలి.

**helpdesk@tgpsc.gov.in**

పంపిన వివరాలను పరిశీలించిన తరువాత, అట్టి అభ్యర్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తగిన నిర్ణయం తీసుకుంటామని టీజీపీఎస్సీ అధికారుయి తెలిపారు.

అభ్యర్థులు గడువు లోపు వివరాలు సమర్పించాలని, తప్పుయి లేదా అసంపూర్ణ వివరాలు పంపితే పరిగణనలోకి తీసుకోకపోవచ్చని వేర్కొన్నారు.

# డిగ్రీ తర్వాత పీజీనా? ప్రభుత్వ ఉద్యోగమా?

## – ఏది ఎంచుకుంటే లైఫ్ త్వరగా సెటిల్!

### ఉన్నత విద్య నిపుణులు సూచన.. వ్యక్తిగత పరిస్థితులపై ఆధారపడి నిర్ణయం తీసుకోవాలి

**హైదరాబాద్, అక్టోబర్ 27 (టీ మీడియా):** డిగ్రీ పూర్తి చేసిన తరుశాత చాలా మంది విద్యార్థులు పీజీ (PG) చదవాలా? లేదా ప్రభుత్వ ఉద్యోగాల కోసు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలా? అనే సందిగ్ధంలో ఉంటున్నారు. నిపుణులు తెలిసిరేమంటే కెరీర్ లక్ష్యం, ఆర్థిక పరిస్థితి, ఆసక్తి, నైపుణ్యాలు, మార్కెట్ అవసరాలు అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలమ.

డిగ్రీ చదువుతున్న సమయంలోనే పోటీ పరీక్షల సిద్ధతమ ప్రారంభించడం మందిదని, పీజీ చదువు కొన్ని రంగాల్లో అదనపు అర్హత, మెరుగైన అవకాశాలను అందిస్తుందని సూచిస్తున్నారు.

**నిరుద్యోగులకు అవకాతం – BHELలో 660 పోస్టులకు నోటిఫికేషన్**

బీ ఎచ్ ఈ ఎల్ BHEL

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (టీ మీడియా): భారత హెవీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ (BHEL) 660 ఖాళీలు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంజినీరింగ్, డిప్లొమా, ఇతర అర్హతలు కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

- మొత్తం పోస్టులు: 660
- విద్యార్హత: డిగ్రీ/డిప్లొమా/డిగ్రీ
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- వివరాల కోసం: bhel.com